# SREE CHAITANYA COLLEGE OF ENGINEERING: KARIMNAGAR

## COMPUTER SCIENCE & INFORMATION TECHNOLOGY DEPARTMENT

## &

## TRAINING & PLACEMENT DEPARTMENT

### శ్రీ చైతన్యలో క్లౌడ్ కంప్యూటింగ్..

తిమ్మాపూర్: మండలంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో జవహర్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం, నాల్గవ సంవత్సరం చదువుతున్న సీఎస్ఈ, ఐటీ, ఎంసీఏ విద్యార్థులకు రెండు రోజుల క్లౌడ్ కంప్యూటింగ్ వర్క్‌షాప్ శుక్రవారం ప్రారంభమైంది. వర్క్‌షాప్‌లో విద్యార్థులకు క్లౌడ్ కంప్యూటింగ్ టెక్నాలజీ ఆవశ్యకత, ప్రాముఖ్యత ప్రోగ్రామింగ్ తదితర అంశాలపై గూగుల్‌వారిచే శిక్షణ పొందిన శిక్షకులు వేణు, ప్రవీణ, వెంకటేశ్‌లు అవగాహన కల్పించారు. విద్యార్థులకు వర్క్‌షాప్‌లు ముఖ్యమైనవని కళాశాల ఎల్లప్పుడు వీటిని ప్రోత్సహిస్తుందని సీఎస్ఈ హెచ్‌వోడీ బి సతీశ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్, సెక్రటరీ ముద్దసాని రమేశ్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్‌వి ఆర్‌కె చలం, శిక్షణ అధికారి శేఖర్‌బాబు, జేకేసీ జిల్లా అధికారి సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

ANDHRAJYOTHI: 15-03-2014

### వర్కుషాపులను వినియోగించుకోండి

■ విద్యార్థులకు శ్రీ చైతన్య విద్యాసంస్థల సెక్రటరీ రమేశ్‌రెడ్డి పిలుపు

**తిమ్మాపూర్, మార్చి 14 (టీ మీడియా):** ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న వర్కుషాపులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీ చైతన్య విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ ముద్దసాని రమేశ్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో జవహర్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ మూడవ, నాల్గొ సంవత్సరం చదువుతున్న సీఎస్ఈ, ఐటీ, ఎంసీలు విద్యార్థులకు రెండు రోజుల క్లౌడ్ కంప్యూటింగ్ వర్కుషాపు శుక్రవారం ప్రారంభమైంది. ఈ వర్కుషాపులో విద్యార్థులకు క్లౌడ్ కంప్యూటింగ్ టెక్నాలజీ ఆవశ్యకత, ప్రాముఖ్యత, ప్రోగ్రామింగ్ తదితర అంశాలపై గూగుల్ వారిచే శిక్షణ పొందిన శిక్షకులు వేణు, ప్రవీణ, వెంకటేశ్‌లు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్‌వి ఆర్‌కె చలం, సీఎస్ఈ హెచ్‌వోడీ సతీశ్‌కుమార్, శిక్షణ అధికారి శేఖర్‌బాబు, జెకెసీ జిల్లా అధికారి సురేశ్, టీపీవో సుధాకర్ పాల్గొన్నారు.



పాల్గొన్న విద్యార్థులు




విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న శిక్షకులు

NAMASTE TELANGANA:15-03-2014